## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:275 | బుధవారం 07-05-2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## సచివాలయంలో కలాం విగ్రహావిష్కరణ



ఏపీ సచివాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. వైబ్రాంట్స్ ఆఫ్ కలాం సంస్థ తయారు చేసిన విగ్రహాల్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూలై 27న అబ్దుల్ కలాం వర్ధంతి రోజున ఈ విగ్రహాలను ఉమ్మడి 13 జిల్లాల్లో ఆవిష్కరించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోమొత్తం 25 కలాం విగ్రహాలను ఆవిష్కరించాలని భావిస్తున్నామని ఈ సందర్భంగా వైబ్రాంట్స్ ఆఫ్ కలాం ప్రతినిధి విజయ్ తెలిపారు.సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా 20 అడుగుల అబ్దుల్ కలాం విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా ఈ విగ్రహాల ఏర్పాటు ఉంటుందని విజయ్ పేర్కొన్నారు.

## శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం: తితిదే ఈవో శ్యామలరావు



2లో

●కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఈవో జె. శ్యామలరావు తెలిపారు.

## దేవాలయాల్లో వరుస ఘటనలు

### భక్తులు ప్రశాంతంగా దర్శించుకునే ఏర్పాట్లు అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు

ఇటీవలి వరుస ఘటనల నేపథ్యంలో సచివాలయంలో దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు .వివిధ దేవాలయాల్లో జరిగిన దుర్ఘటనలపై చర్చించారు. భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనం, ఉత్సవాల సమయంలో రద్దీ నియంత్రణ ఏర్పాట్ల పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల తిరుపతి, సింహాచలం సంఘటనలపై ఇప్పటికే అధికారులపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సింహచలం ఘటనకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు-వేసింది. ఇటీవల విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అపశృతి చోటు-చేసుకున్న విషయం తెలిసిందే. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని సిమెంట్ గోడ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది.

2లో



## ఏపీపీఎస్సీ గ్రూప్-1 అక్రమాల కేసు.. క్యామ్‌సైన్ డైరెక్టర్ ధాత్రి మధు అరెస్టు




2లో

ఏపీపీఎస్సీ గ్రూప్-1 అక్రమాల కేసులో 'క్యామ్‌సైన్ మీడియా' సంస్థ డైరెక్టర్ ధాత్రి మధును పోలీసులు అరెస్టు చేశారు.

## బేబి కిట్ పథకాన్ని పునరుద్ధరించిన ఏపీ ప్రభుత్వం




అమరావతి: వైకాపా హయాంలో నిలిపివేసిన బేబీ కిట్ పథకాన్ని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరించింది. నవజాత శిశువుల ఆరోగ్యం కోసం 11 వస్తువులతో కూడిన బేబీ కిట్‌ను అప్పటి తెదేపా ప్రభుత్వం పంపిణీ చేసేది. వైకాపా ప్రభుత్వం ఆ పథకాన్ని నిలిపివేయగా.. తాజాగా కూటమి ప్రభుత్వం

## దుర్గగుడి ఈవోగా వీకే శీనా నాయక్



అమరావతి: ఏపీలో 9 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడలోని శ్రీదుర్గామల్లేశ్వర స్వామి ఆలయ ఈవోగా వీకే శీనా నాయక్, పులివెందుల ఆర్డీవోగా జి.చిన్నయ్యను నియమించింది. కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కేవీ రామలక్ష్మిని ప్రభుత్వం బదిలీ చేసింది. మిగిలిన వారికి ఆయా జిల్లాల్లో మహిళా శిశుసంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్లుగా, సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## రేవంత్ రెడ్డిని కలిసిన స్విట్జర్లాండ్ రాయబారి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి శ్రీమతి మాయా తిస్సాఫీ మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.



## కాంగ్రెస్ ఖేల్ ఖతం..దుకాణం బంద్

### ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్ ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి



ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. పేజి 2లో

## రేవంత్ వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపం: కేటీఆర్

ఉద్యోగ సంఘాల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు.

2లో



## ఆర్టీసీ సమ్మె వాయిదా



### ముగ్గురు ఐఎఎస్‌లతో కమిటీ

### మంత్రి పొన్నంతో చర్చల అనంతరం జెఎసి వెల్లడి

తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు- ప్రకటించారు. రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు- కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు. సమ్మెకు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు.

పేజి 2లో



# సంపాదకీయం

## సుంకాల సంప్రదింపులు - రైతాంగం

ఆర్థిక శాస్త్రంలో ప్రాథమిక స్థాయి పాఠ్యపుస్తకాలు 'లోపరహితమైన' పోటీ అనే పూర్తి ఊహాజనితమైన భావనతో ప్రారంభిస్తాయి. సాంప్రదాయ ఆర్థిక శాస్త్రవేత్తలు దీనికి భిన్నంగా ఉండే 'స్వేచ్ఛా పోటీ' అనే భావనను ఉపయోగిస్తారు. మార్క్స్ కూడా దీనినే వాడాడు. సమానమైన నైపుణ్యం కల పనికి సమాన వేతనం, ఏ రంగంలోనైనా సమానమైన లాభాల రేటు ఉండేదే స్వేచ్ఛా పోటీ అని వివరిస్తారు. ఇది ఆచరణలో సాధ్యం కావాలంటే కార్మికులు స్వేచ్ఛగా ఎక్కడికైనా పోగలిగిన పరిస్థితి, పెట్టుబడి కూడా ఎక్కడికైనా సంచరించగల పరిస్థితి ఉండాలి. ఈ రెండింటికీ తోడుగా 'సున్నా లాభాలు' ఉన్నప్పుడు అది 'లోపరహిత పోటీ' అవుతుంది. ఇది సాధ్యపడాలంటే ఏ రంగంలో లాభాలు వస్తున్నాయో ఆ రంగంలోకి ఎందరైనా పెట్టుబడిదారులు అదనంగా ప్రవేశించగలిగే పరిస్థితి ఉండాలి. అలా అందరూ ప్రవేశించగానే ఆ రంగంలో లాభాలు సున్నా అయిపోతాయి. అదనంగా పెట్టుబడిదారులు ప్రవేశించగలగడం అంటే పెట్టుబడి దారీ వర్గంలోకి ఎందరైనా స్వేచ్ఛగా ప్రవేశించగల వీలు ఉండాలి. అంటే కార్మికులు కూడా పెట్టుబడిదారులుగా మారిపోయి లాభాలు వచ్చే రంగంలోకి ప్రవేశించగలగాలి. 'లోపరహిత పోటీ' ఉండాలంటే 'లోపరహితమైన సామాజిక చలనం (ఒక వర్గం నుండి మరొక వర్గంలోకి– ఉదాహరణకు కార్మికవర్గం నుండి పెట్టుబడిదారీ వర్గంలోకి) ఉండాలి. మరోలా చెప్పాలంటే వర్గాలే లేని సమాజం అయివుండాలి. ప్రస్తుత స్థితిలో అది ఊహాజనితమైన స్థితే ఔతుంది. ఈ లోపరహిత పోటీకి కొన్ని ప్రశస్తమైన లక్షణాలు ఉన్నాయి. అందుచేత అటువంటి లోపరహిత పోటీ అనేదే గనుక నెలకొంటే ఆ పోటీ ఫలితంగా నిర్ణయించబడిన ధరల స్థాయి నుండి దారి తప్పడం ఎంతమాత్రమూ మంచిది కాదు.

అయితే కొత్త అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను రూపొందించేటప్పుడు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.వో) ప్రపంచంలో లోపరహిత పోటీ నెలకొని ఉంది అన్న ఊహాజనితమైన నిర్ధారణతో ప్రారంభించింది. అప్పటికి ఉన్న ధరల నుండి దారి మళ్ళడాన్ని ఎంతమాత్రమూ అనుమతించకూడదని ఆదేశించింది. ఏ దేశంలోనైనా సరుకులను ఉత్పత్తి చేసే వారికి గనుక మద్దతు ధరలను గ్యారంటీ చేస్తే అది లోపరహిత పోటీ ఉన్న వాణిజ్యాన్ని దారి మళ్ళిస్తుంది కనుక అటువంటి మద్దతును ఏ దేశమూ అందించకూడదని ఆదేశించింది. అదే సమయంలో అదే ఉత్పత్తిదారులకు నగదు బదిలీ వంటి రూపాలలో మద్దతును అందిస్తే అది లోపరహిత పోటీని ఏ విధంగానూ ప్రభావితం చేయదని చెప్తూ అటువంటి నగదు బదిలీలను మాత్రం అనుమతించింది.

ఈ విధమైన నిబంధన పూర్తిగా అర్ధరహితం. ఈ నాటి వాస్తవిక ప్రపంచంలో గుత్త పెట్టుబడిదారుల లాభాలను నియంత్రించాలంటే వారు ఆర్జించే లాభాల రేటు మీద పరిమితులను విధించి అమలు చేయాలి. ఆ విధంగా గుత్త పెట్టుబడిదారుల లాభాల మీద నియంత్రణ అమలు చేయడం డబ్ల్యు.టి.వో దృష్టిలో సరుకుల ధరలను, వాణిజ్యాన్ని దెబ్బ తీసే వ్యవహారంగా పరిగణించబడుతోంది. ఆ పేరుతో గుత్త పెట్టుబడిదారుల మీద ఎటువంటి నియంత్రణలనూ అది అనుమతించదు. ప్రస్తుతం ప్రపంచంలో 'లోపరహిత పోటీ' నెలకొని వుందన్న అర్థం లేని ప్రాతిపదిక మీద డబ్ల్యు.టి.వో వ్యవహరిస్తోంది. ఈ పేరుతో అనేక మూడవ ప్రపంచ దేశాల మీద తన నిబంధనలను రుద్దుతోంది. ఆ దేశాలకు వాస్తవం ఏమిటో తెలిసినా, వాటిని బెదిరించడంతో అవి ప్రశ్నించలేని స్థితిలో తలొగ్గుతున్నాయి. ఈ నిబంధనల పర్యవసానంగా చిన్నరైతుల వ్యవసాయం ప్రమాదంలో పడుతోంది.

సంపన్న పెట్టుబడిదారీ దేశాలు తమ రైతులకు చాలా భారీ మొత్తంలో సబ్సిడీలు అందిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ సబ్సిడీలు రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను కల్పించే రూపంలో కాకుండా నేరుగా నగదును బదిలీ చేసే పద్ధతిలో రైతులకు అందుతున్నాయి. యూరోపియన్ యూనియన్ దేశాలలో, అమెరికాలో రైతులకు అందించే నగదు వాళ్ళు పండించే పంట ధరలో దాదాపు సగం మేరకు ఉంటుంది. జపాన్ లోనైతే దాదాపు రైతు ఉత్పత్తి చేసే పంట మొత్తం విలువ ఎంతో అంత నగదు బదిలీ వారికి చేస్తున్నారు. ఇంతింత భారీ సబ్సిడీలు ఇవ్వడాన్ని డబ్ల్యు.టి.వో తప్పు పట్టదు. ఆ విధమైన నగదు బదిలీలు వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయంపై ఎటువంటి ప్రభావాన్నీ చూపబోవు అన్నది దాని వాదన.

కాని ఇండియా వంటి దేశాల్లో ప్రభుత్వం రైతులకు మద్దతు ధరను ఇస్తుంది. అంటే రైతుల పంటల ధరలు ఒకానొక స్థాయికన్నా దిగువకు పడిపోకుండా తానే ఆ పంటలను ప్రకటించిన ధరకు కొనుగోలు చేస్తుంది. లేదా తాను ప్రకటించిన ధరకే కొనుగోలు చేయాలని ఆదేశిస్తుంది. ఇటువంటి మద్దతు విధానాన్ని డబ్ల్యు.టి.వో అభ్యంతర పెడుతుంది. ఇది ప్రభుత్వం ధరల నిర్ణయంలో అనవసరంగా జోక్యం చేసుకోవడమేనంటుంది. కావాలంటే భారతదేశంలో కూడా అమెరికాలో మాదిరిగా రైతులకు నేరుగా నగదు బదిలీ చేసుకోవచ్చును తప్ప మార్కెట్ ధర ఎంత ఉండాలో నిర్ణయించడంలో ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదు అంటుంది. సిద్ధాంతంగా చూస్తే డబ్ల్యు.టి.వో వాదనలో తప్పు లేదు. కాని ఆచరణలో చూస్తే అమెరికాలో కొన్ని వేలమంది మాత్రమే రైతులు ఉన్నారు. కాని భారతదేశంలో కోట్లాదిమంది రైతులు ఉన్నారు, ప్రతీ రైతు ఇంటికీ నేరుగా నగదు ను అందించడం ఆచరణలో సాధ్యమయ్యేది కాదు. కనీస గిట్టుబాటు ధర అమలయ్యేలా చూడడమే ఆచరణలో సాధ్యపడుతుంది. ఇటువంటి మద్దతు ధర విధానాన్ని వ్యతిరేకించడం అంటే సారాంశంలో ఇండియా వంటి దేశాలలో రైతాంగానికి ప్రభుత్వ మద్దతు ఏ రూపానా లేకుండా చేయడమే.

వాణిజ్య పంటలను పండించే రైతుల విషయంలో ఇప్పటికే జరిగింది ఇదే. గతంలో కాఫీ, రబ్బరు, కొబ్బరి తదితర పంటలను పండించే రైతుల ప్రయోజనాల రక్షణ కోసం కాఫీ బోర్డు, కాయిర్ బోర్డు, టీ బోర్డు, రబ్బరు బోర్డు వగైరా సంస్థలను ప్రభుత్వం ఏర్పరచింది. ఇది నయా ఉదారవాద విధానాలు ప్రవేశించక మునుపు పరిస్థితి. ఆ కాలంలో ఈ వాణిజ్య పంటల ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో పతనమైతే ఈ బోర్డులు రంగంలోకి దిగి ఆ సరుకులను ప్రకటించిన ధరలకు కొనుగోలు చేసేవి. వాటిపై సుంకాల రేట్లను కూడా అందుకు అనుగుణంగా సవరించేవి. కాని నయా ఉదారవాద విధానాలు వచ్చాక ఆ బోర్డులన్నీ రద్దయ్యాయి. వాణిజ్య పంటలకు ఇప్పుడు ఏ విధంగానూ ప్రభుత్వం రక్షణ కల్పించడం లేదు. రక్షణ కరువైనందువల్ల అనేకమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. స్వతంత్ర భారత దేశంలో నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలయ్యే వరకూ రైతుల ఆత్మహత్యల ఉదంతాలు మనం వినలేదు. ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఆహార పంటలకు కూడా మద్దతు ధర విధానాన్ని నిలుపు చేయాలని భావిస్తోంది. గతంలో తెచ్చిన నల్ల చట్టాల సారాంశం ఇదే. కాని రైతాంగం ప్రతిఘటనతో ఈ విషయంలో ముందడుగు వేసే ధైర్యం ఇంతవరకూ చేయడలేకపోతున్నది. కాని ప్రభుత్వం మద్దతు ధర విధానాన్ని రద్దు చేసే ఆలోచనను మాత్రం విడనాడలేదు.

ఇప్పుడు ట్రంప్ ముందుకు తెచ్చిన సుంకాల విధానంతో ఈ సమస్య తక్షణ ఎజండాగా మారింది. ట్రంప్ ఇండియాపై విధించిన అధిక సుంకాలకు జవాబుగా ఇండియా కూడా అమెరికా మీద అధిక సుంకాలను విధించి వుంటే దేశంలోని రైతులకు పెద్ద సమస్య ఉండేది కాదు. కాని ఇండియా ట్రంప్ ప్రభుత్వంతో సంప్రదింపులకు అంగీకరించింది. అంటే అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల మీద ఇప్పుడున్న సుంకాలను తగ్గించడానికి సూత్రప్రాయంగా ఒప్పుకున్నట్టే. అప్పుడు రైతుల వ్యవసాయోత్పత్తులకు ఇప్పుడు ఉన్న రక్షణ ఇక ముందు కాలంలో ఉండదు. భారీ ప్రభుత్వ నగదు బదిలీ అండతో అమెరికన్ రైతులు తమ ఉత్పత్తులను మన దేశానికి తెచ్చి ఇక్కడ చాలా తక్కువ రేట్లకు అమ్మగలుగుతారు. ఆ స్థాయికి మన రైతులూ తమ ఉత్పత్తుల ధరలను తగ్గించుకోక తప్పనిసరి పరిస్థితి వస్తుంది. హరిత విప్లవం ద్వారా ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మన దేశం స్వయం సమృద్ధి సాధించింది. దాంతో అమెరికన్ ధాన్యాన్ని కొనుగోలు చేయనవసరం లేకుండా పోయింది. అప్పటి నుంచీ అమెరికా ఎలాగైనా మన దేశానికి తన ఆహార ధాన్యాలను ఎగుమతి చేయాలని కలలు కంటూనే వుంది. ఇండియా వంటి అతి పెద్ద ఆహారధాన్య మార్కెట్ మరెక్కడ ఉంటుంది? ఇప్పుడు మోడీ ప్రభుత్వం అమెరికాతో సంప్రదింపులకు అంగీకరించిన కారణంగా అమెరికా కల నెరవేర్చుకునే అవకాశం వచ్చింది.

# బీఆర్ఎస్ అభివృద్ధి గాలి బుడగ

గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మంత్రి సీతక్క విమర్శించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వీరు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క



మండిపడ్డారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని హితవుపలికారు. ఉద్యోగుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని అంటూ మండిపడ్డారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరు కేటీఆర్ అని నిలదీశారు. ఎందరో ఉద్యమకారులను అవమానపరిచి బయటకు పంపిన చరిత్ర గులాబీ పార్టీదని మండిపడ్డారు. అప్పులు, అమ్మకాలు తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారన్నారు. బీఆర్ఎస్ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కేటీఆర్‌కు మైండ్ దొబ్బిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం మాట్లాడారని.. కేటీఆర్‌కు మెడ, కాళ్ల నొప్పులు దెబ్బకే పోయాయంటూ ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. సమ్మె చేయొద్దు.. రాష్ట్రం బాగు చేసుకుందాం అని సీఎం చెప్పారని.. గతం లో 52 రోజులు సమ్మె చేస్తే.. కేసీఆర్ ఒక్క రోజు బయటికి రాలేదని గుర్తు చేశారు. సమ్మె చేస్తున్న వారిని నానా బూతులు ఆ నాడు తిట్టిండని తెలిపారు. రేవంత్ లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదన్నారు. ఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్యే చేశారన్నారు. ఉద్యోగ సంఘం నేతలను మాట్లాడకుండా చేశారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. వాస్తవ పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరని.. ప్రతీరోజు తప్పుడు ప్రచారమే చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో బిల్లులు రావడం లేదని.. అవన్నీ ఆ నాడు కేసీఆర్ పెట్టి పోయారన్నారు. మిగులు రాష్ట్రం ఇస్తే అప్పుల రాష్ట్రం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దోచుకున్నదే కాకుండా.. మళ్ళీ వచ్చే వాళ్లు పరిపాలన చేయకుండా చేశారన్నారు. 'తెలంగాణ ప్రజలకు లెక్కలు తెలీవని అనుకుంటు–న్నావా కేటీ–ఆర్... మీ హయాంలో ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా. లక్ష 50 వేల కోట్లు– అప్పు కట్టాము. మిస్ వరల్డ్‌కు ఖర్చు రూ.250 కోట్లు– కాదు.. రూ.27 కోట్లే. కేటీ–ఆర్.. దోపిడీలో భాగస్వామి. తప్పుడు లెక్కలు చెప్పడం భావ్యం కాదు. మీరు దోచుకున్నంత దేశంలో ఎవరూ దోచుకోలేదు. కేటీ–ఆర్‌కు సిగ్గు శరం లేదు. కాళేశ్వరంలో ఓ అధికారి జైలుకి వెళ్ళాడు. మీరు చెప్తేనే కరెక్ట్ అనేది దుర్మార్గపు ఆలోచన. నీ పగటి కలలు నెరవేరవు. రేపటికి రేపు సీఎం కుర్చీలో కేటీఆర్ కూర్చోలేడు' అంటూ వ్యాఖ్యలు చేశారు. దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకున్నా సీఎం 21 వేల కోట్ల రుణమాఫీ చేసిండు. రుణమాఫీ చేసినందుకు రాహుల్ క్షమాపణ చెప్పాలా. మేనిఫెస్టో గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ఆర్టీసీ సమ్మె 52 రోజులు జరిగితే ఎందుకు మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఇల్లు వద్ద పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్నారు. కేటీఆర్ చెప్పిన 2000 ఎకరాలు తీసుకురావాలి. ఆ 2000 ఎకరాలు బయటపెట్టాలి. పిట్ట కథలు చెబుతుండు. చెల్లెను బయటకు పంపాలి.. బావను పడుకోబెట్టాలి అని చూస్తుండు. సీఎం ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తుండు. కేసీఆర్ చెప్పిందే చెప్పి వన్ మ్యాన్ షో చేసిండు. దెబ్బ తాకి మెదడు దొబ్బిన కేటీఆర్ మాటలు నమ్మొద్దని ఎంపీ చామల కిరణ్ స్పష్టం చేశారు.

## రేవంత్ వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: ఉద్యోగ సంఘాల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. సీఎం వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపంగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "భారాస పార్టీని, మమ్మల్ని ఎన్ని తిట్టినా భరించాం.. భరిస్తాం. తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినేలా సీఎం మాట్లాడితే సహించేది లేదు. రేవంత్‌రెడ్డి అత్యంత అసమర్థ, దక్షతలేని సీఎం అని నిన్నటి వ్యాఖ్యలతో తేలిపోయింది. దిల్లీ పార్టీలను నమ్మొద్దని ప్రజలకు కేసీఆర్ చిలుకకు చెప్పినట్లు చెప్పారు. ఎన్నికలప్పుడు కేసీఆర్ చెప్పిన మాటలు నేడు అక్షరసత్యాలయ్యాయి. పరిపాలన చేతగాదని.. సీఎం రేవంత్‌రెడ్డి కాడి కిందపడేశారు" అని కేటీఆర్ విమర్శించారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 అక్రమాల కేసు.. క్యామ్‌సైన్ డైరెక్టర్ ధాత్రి మధు అరెస్టు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఏపీపీఎస్సీ గ్రూప్–1 అక్రమాల కేసులో 'క్యామ్‌సైన్ మీడియా' సంస్థ డైరెక్టర్ ధాత్రి మధును పోలీసులు అరెస్టు చేశారు. గ్రూప్–1 మెయిన్స్ జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలకు పాల్పడ్డారని అతడిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో హైదరాబాద్‌లోని అతడి కార్యాలయంలో మధును ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం విజయవాడకు తరలిస్తున్నారు.

మూల్యాంకన కుంభకోణం కేసులో మధును ఏ2గా కోర్టులో పోలీసులు హాజరుపరచనున్నారు. హాయ్‌ల్యాండ్ రిసార్ట్స్‌లో మూల్యాంకన నిర్వహణ బాధ్యతలను నిబంధనలకు విరుద్ధంగా కొటేషన్ విధానంలో పొందిన క్యామ్‌సైన్ సంస్థ.. ఇతర విషయాల్లోనూ అవకతవకలకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ కుంభకోణంపై విజయవాడలోని సూర్యారావుపేట పోలీసుస్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌లో నాటి ఏపీపీఎస్సీ కార్యదర్శి, సీనియర్ ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులను ఏ1గా చేర్చిన విషయం తెలిసిందే.

# ఆర్టీసీ సమ్మె వాయిదా

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటుందని.. సమ్మె చేస్తే నష్టం జరుగు తుందని చెప్పారు. కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పడంతో తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడించారు. నేటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. కమిటీ– ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది. తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటు–న్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. తమ డిమాండ్లకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను వాయిదా వేసుకున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు– సచివాలయం మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు. ప్రభుత్వంతో సుధీర్ఘంగా జరిపిన చర్చలు సఫలమయ్యామని ప్రకటించారు. పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావులతో అనేక అంశాలపై చర్చించినట్లు– పేర్కొన్నారు. ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షల తొలగింపు, అన్ని కేటగిరీల్లో ఖాళీ భర్తీ, గుర్తింపు ఎన్నికల నిర్వహణ, కారుణ్య నియామకాలు , ఉద్యోగ భద్రతపై సర్క్యూలర్, నేరుగా ఆర్టీసీకే ఎలక్ట్రిక్ బస్సులు, 2025 నుంచి రి–టైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులు, 2017లో రిటైర్ అయిన వారికి వేతన సవరణ ప్రకారం బెనిఫిట్స్ వంటి డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు– తెలిపారు. అలాగే 2019 లో సమ్మె కాలంలో ఉద్యోగులపై వేసిన పోలీస్ కేసులను మాఫీ, ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం చేయాలని కోరినట్లు– వెల్లడించారు. తమ అని డిమాండ్లను విడతల వారీగా పరిష్కరిస్తామని సర్కార్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ఖేల్ ఖతం.. దుకాణం బంద్

మొదటిపేజీ తరువాయి

సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్, ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకరటింకరగా నిర్మించిందని, కమిషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డకు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు– గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

# దేవాలయాల్లో వరుస ఘటనలు

మొదటిపేజీ తరువాయి

దీనికి బాధ్యులు ఎవరన్న దానిపై ఐఏఎస్ అధికారి సురేష్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించారు.విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో సింహాచలం ఘటనా స్థలంకు వెళ్లి పరిశీలించి త్రిసభ్య కమిటీ–.. మొత్తం 19 మందిని విచారించి ఈ ఘటనకు బాధ్యులెవరో తేల్చి.. మొత్తం ఆరు పేజీలతో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వెంటనే యాక్షన్‌లోకి దిగిన ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు– వేసింది.

## శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం: తితిదే ఈవో శ్యామలరావు

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఈవో జె. శ్యామలరావు తెలిపారు. కాలినడకన వెళ్లే మార్గంలో టోకెన్లు పొందేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయం తితిదే దృష్టికి వచ్చిన నేపథ్యంలో.. తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మంతో కలిసి మంగళవారం కాలినడక మార్గంలో పరిస్థితిని పరిశీలించారు.



అనంతరం ఈవో మాట్లాడుతూ.. శ్రీవారి మెట్టు మార్గంలో దర్శనానికి సంబంధించి టోకెన్లు పొందడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఆటోవాలాల నుంచి సరైన సహకారం లేదనే విషయం బోర్డు దృష్టికి వచ్చిందన్నారు. తితిదే కల్పిస్తోన్న సౌకర్యాలను ఆటోవాలాలు తమ స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారని, భక్తుల నుంచి విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం చూపించే దిశగా చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులకు తితిదే కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్షించి.. మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరుపతి నుంచి శ్రీవారి మెట్టు మార్గం వరకు బస్సుల సంఖ్య పెంచడం, టోకెన్ల జారీ కౌంటర్లను పెంచే అంశాలను పరిశీలిస్తామన్నారు. భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని, అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

# ఉపాధి హామీ రక్షణ కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం,దేశవ్యాప్త సమ్మె,గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి

● **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపు**

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.06)**

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కోసం,నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా,రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె,గ్రామీణ బంద్ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు,రైతులు,కార్మికులు,అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీబీనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీబీనగర్ మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశము దగ్గరికి వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో,వ్యవసాయ రంగంలో తిరోగమన సంస్కరణలు,విధానాలు అమలు చేసేందుకు



ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీని ఎత్తివేయాలని కుట్రలను చేస్తూ అనేక కొత్త కొత్త జీవోలను తెస్తూ కార్మికుల బతుకులతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు.ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు.రాష్ట్రంలో 1.10 కోట్ల మంది పైగా ఉపాధి హామీ కూలీలు ఉంటే అందులో 54.85 లక్షల మంది ఉపాధి హామీలో పని చేస్తున్నారని వారికి ఈ సంవత్సరము 12 కోట్ల పని దినాలు అవసరం ఉంటే కేంద్ర ప్రభుత్వము కేవలము 6.5 కోట్ల పని దినాలను మాత్రమే అనుమతించిందని అన్నారు.పెద్ద ఎత్తున కూలీల సంఖ్య పెరిగి పని దినాల డిమాండ్ పెరిగిన పరిస్థితులలో పని దినాలు పెంచేది పోయి ఎట్లా తగ్గిస్తారని ప్రశ్నించారు.ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి 2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని,సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని,రోజుకు కనీస వేతనం రూ.600



ఇవ్వాలని,ఆధారిత చెల్లింపును నిలిపివేయాలని,పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని,ప్రమాద బీమా సౌకర్యము 10 లక్షలు ఇవ్వాలని,పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్ తో నిర్వహిస్తున్న గ్రామీణ బంద్,సమ్మెను పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్,మండల నాయకులు బండారి శ్రీరాములు,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కమ్మరి సునిత,కార్మికులు కొలిచెలిమే గణేష్,ఉడుత నరసింహ, పేరబోయినబాల మల్లేష్, కుశంగలరాములు, కుమ్మరి పరుశురాం, దేవరుప్పల జాంగిర్,వర్కాల కమలమ్మ, పొట్ట రేణుక,యాదమ్మ, పి.పద్మ,కే.భాలమని, రాపోల్ సక్కుబాయి, రాంపల్లి భాగ్య, గడ్డం లలిత,బంగారి ఈదమ్మ,కుశంగల కళ,ఉడుత దుర్గ,కే.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జననేత జన్మదిన వేడుకలు.



**జన సముద్రం న్యూస్, పినపాక, మే 6.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాకమండల%శీ%, బయ్యారం క్రాస్ రోడ్ లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు. అనంతరం పలు గ్రామాలలో పాయం అభిమానులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన పుట్టిన రోజున అన్నదానం, వైద్య శిబిరాలు, నిత్యావసర సరుకుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజతలు తెలిపారు.

## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.




**జన సముద్రం న్యూస్, పినపాక, మే 6.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, పాండురంగాపురం గ్రామంలోనే మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది. మద్దెల రాంగోపాల్ (టీచర్) సహకారంతో, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ తోలేం శ్రీనివాసరావు సభ్యులు అనూష, కాయం శేఖర్, ప్రసాద్,సనప భరత్, ముఖేష్, కలువేటి పవన్ .ఈసం గోపయ్య. సపక మాణిక్యం. మహిళలు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో జొన్న జావా ,మంచినీటిని ఎండకు అలసిపోయిన బాటసారులకు అందించడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు మహర్షి స్వచ్ఛంద సంస్థ సభ్యులను అభినందించారు.

## విజ్ఞాన్ స్కూల్ విద్యార్థిని అభినందించిన జడల యశిల్ గౌడ్



● **జైవైజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేత**

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.06)**

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ చెందిన విద్యార్థినికి ఇటీవల విడుదల అయినా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన ఎం.అక్షయ ను శాలువాతో సత్కరించి,రూ.10000/- వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన జైవైజి ఫౌండేషన్ అధినేత,సామాజికవేత్త,బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జడల యశిల్ గౌడ్.జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించిన విజ్ఞాన్ పాఠశాల చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డిని అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు పై చదువుల కొరకు ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం మధ్యాహ్న భోజన కార్యక్రమం

● **మార్కెట్ కమిటి చైర్ పర్సన్ యాట గీత నర్సింహ**

**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్:**

అమనగల్ .స్థానిక మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్న భోజన కార్యక్రమం రైతుల కోసం ఏర్పాటు చేయబడింది. వ్యవసాయానికి వెన్నెముకలైన రైతుల శ్రమను గౌరవిస్తూ, వారిని ఆదరించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తక్కువ సమయంలో రైతులకు విశ్రాంతిని కలిగించేలా ఆకర్షణీయమైన భోజనం అందించబడింది. మార్కెట్ కమిటీ సభ్యులు మరియు అధికారులు స్వయంగా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమం రైతుల సంక్షేమం పట్ల మార్కెట్ కమిటీ తీసుకుంటున్న చొరవకు నిదర్శనమని పలువురు స్థానికులు అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని



వారు కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు, కడ్తాల్ మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, బిచ్య నాయక్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ల రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, సీనియర్ నాయకుడు హీరా సింగ్, రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, దొడ్డు కృష్ణ యాదవ్, సలీం, పర్వతాలు మరియు రైతులు మల్లయ్య, రాములు, శ్రీనివాస్, బజారు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి మాటలకు తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారు

● **బిఆర్ఎస్ నాయకులు సాజ్యా నాయక్**

**వెల్దండ,మే,07(జనసముద్రం న్యూస్)**

వెల్దండ మండలం ఉబ్బల గుట్ట తండ మాజీ సర్పంచ్ బుజ్జి సాజ్యా నాయక్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు తెలంగాణ ప్రజలు చాలా బాధపడుతున్నారు 14 నెలల క్రితం రేవంత్ రెడ్డి ఏమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 6 గ్యారంటీలు ఇస్తామని అని హామీ ఇచ్చారు ఈరోజు మా దగ్గర ఆదాయం లేదు మీరు ఏం చేసుకోవటారో చేసుకోరని ఈరోజు అంటున్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జనాలు నమ్మి ఓటేస్తే నట్టేట్ల ముంచారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జనాలు నమ్మే పరిస్థితిలో లేరు 6 గ్యారంటీలను చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది మహిళలకు 2500 ఇస్తామని తులం బంగారం ఇస్తామని అదేవిధంగా మహిళలకు స్కూటీలు ఇస్తామని దివ్యాంగులు వితంతులకు పెన్షన్ 4000 ఇస్తానని చెప్పి ఈరోజు ప్రజలను మోసం చేస్తుంది ఆనాడు తొలి ఉద్యమకారుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అదే రోజు



చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెలంగాణలో కష్టాలు వస్తాయి మాయం మాటలతో ప్రజలను మోసం చేస్తారు కరువు కాటకాలు వస్తాయని ఆనాడే చెప్పారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు అధికారులకు వచ్చి ఆదాయం లేదు రాష్ట్రం దివాలా తీసింది అని అనడం ఎంతవరకు న్యాయం ఇలాంటి ప్రభుత్వానికి వచ్చే స్థానిక ఎలక్షన్లో తగ్గిన గుణపాఠం చెప్పాలని మాజీ సర్పంచ్ విలేకరుల సమావేశంలో హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో అమర్ సింగ్ నాయక్ పాల్గొన్నారు

## ప్రభుత్వ విజయాలు ఇబ్బందుల గురించి ప్రజలకు తెలిస్తే తప్పేంటి?.



**జన సముద్రం న్యూస్ మే 6 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

తమప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు ముఖ్యమంత్రి వాస్తవాలు చెపితే తప్పేంటనీ ఎన్నికల ముందు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రాజకీయ పార్టీలు ప్రచారం చేసుకుంటాయి.వాగ్దానాలను నమ్మి ప్రజలు తాము మెచ్చిన పార్టీకి అధికార0 కట్టబెడతారు.అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమ వాగ్దానాలను అమలు చేయాల్సి ఉంటుంది. ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలను అమలు చేసిన పార్టీలకు ప్రజలు అండగా ఉంటారు.ఎన్నికలలో విజయం సాధించిన రేవంత్ ప్రభుత్వ0గత ప్రభుత్వ నిర్వాకం వల్ల సంక్షేమ పథకాలు త్వరిత గతిన అమలుచేయలేని పరిస్థితులు ఏర్పడినట్లయితే, ఆ విషయాలు ప్రజలకు తెలియజేసి గత ప్రభుత్వ అప్పుల నిర్వాకాలు తద్వార ప్రస్తుత ప్రభుత్వానికి పెరుగుతున్న ఆర్థిక భారాలు ,ప్రజలకు తెలియచేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది.అలాగే సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వానికికావలసిన ఆర్థిక వనరులగురించి కూడా ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేసిన ముఖ్యమంత్రి గౌ. శ్రీ రేవంత్ రెడ్డి గారిని అభినందించక తప్పదని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ పేర్కొన్నారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న రాష్ట్ర మంత్రివర్గానికి ఐఏఎస్, ఐపీఎస్ లతోపాటు లక్షల సంఖ్యలో ఉన్న ఉద్యోగ వర్గాలు కూడా ప్రభుత్వానికి చేదోడుగా ఉంటూ ప్రభుత్వ పథకాలు కొనసాగేందుకు తమ వంతు సహ కారం అందించాలని రాష్ట్ర ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.పథకాల అమలుకు శ్రమిస్తున్న ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని ప్రభుత్వ వర్గాలు ప్రజలను కోరుతున్నారు.

## చెరువుల కింద కాల్వల పూడిక తీయాలి : సామాజిక కార్యకర్త, లాయర్ కర్నే రవి.



**జన సముద్రం న్యూస్, మణుగూరు, మే 6.**

మణుగూరు మండలం, పగిడేరు గ్రామ పంచాయతీ, శాంతినగర్ నివాసి సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి మంగళవారం నాడు ఎంపీడీవో శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ చెరువుల కుంటలు క్రింద ఎంతో మంది రైతులు పంట పొలాలు సాగు జీవనం చేస్తున్నారు రైతులు వ్యవసాయం వారియొక్క ప్రదాన వృత్తి ఈ చేరువులు, కుంటలు క్రింద సుమారు యాభై వేల ఎకరాల భూమి సాగు అవుతుంది ఉపాధి హామీ పథకం క్రింద చేరువులు కుంటలు పంట పోలాలు కాల్వలు పూడికలు తీయడం వల్ల నీరు నీల్వ సామర్థ్యం పెరుగుతుంది. రైతులకు పంటలు బాగా పండుతాయి.పంట పోరాటాలు కాల్వలు పూడిక తీయడం వల్ల నీరు నేరుగా రైతుల పోలాల్లోకి పొతాయన్నారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందించారని కర్నే రవి విలేకరులకు తెలియజేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే పాయం జన్మదిన వేడుకలు.

**జన సముద్రం న్యూస్, అశ్వాపురం, మే 6.**

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా మంగళవారం అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అశ్వాపురంలోని ఓరుగంటి వీరయ్య భవన్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్ వేడుకలు నిర్వహించి మీడియా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి,స్వావాభిమనుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అని వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, సకల సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు,మండల ప్రజల తరఫునుంచి కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఎస్.కె.షర్ఫుద్దీన్, ఎస్.కె.ఖదీర్, యేనిక రవి, తూము రాఘవులు, ఆవుల



రవి, బూరెడ్డి వెంకటరెడ్డి, కాకా అశోక్, మాచిరెడ్డి వెంకటరెడ్డి, సామా కృష్ణారెడ్డి, చుంచు ఏకాంబరం, కిలారు శేషగిరి, గొల్లపల్లి నరేష్ హర్ష నాయక్, తెల్లం వీరభద్రం, ఎక్కటి సత్యనారాయణ రెడ్డి, మనాది సైదులు, సింగం శ్రీధర్, పాటి ప్రదీప్, మాదినేని సుబ్బారావు, బండారు వెంకటేశ్వర్లు, సంతపురి సతీష్, మేకల అంజిబాబు, సామకూరి వెంకన్న, బరాసు సంపత్, మట్టా వీరభద్రారెడ్డి, ఎస్.కె. గాలిబ్, వేముల విజయ్, గుర్రం తిరుపతి రావు, కుంజా జాను, కమ్మాల వెంకన్న, మురికిపూడి వెంకటేశ్వర్లు, ఊకె వెంకటేశ్వర్లు, రావులపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బాల్య మిత్రుల ఆర్థిక సహాయం.

**జనసముద్రంన్యూస్:**

**లక్షెట్టిపేట:మే 06:**



మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు మునిగంటి చంద్రశేఖర్ కుటుంబానికి మంగళవారం బాల్య మిత్ర బృందం ఆధ్వర్యంలో రూ.50,000/-మృతుడి కూతురు జాహ్నవి పేరు తో.బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి బాధిత కుటుంబానికి బాండ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మృతుడి బాల్య స్నేహితులు పాల్గొన్నారు

# చీకటి రహిత వార్డుగా 48వ వార్డును తీర్చిదిద్దుతున్న గంకల కవిత అప్పారావు యాదవ్

- మండుటెండలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వార్డులో నూతన వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమంలో గంకల
- గెలిచిన రోజు నుంచి నేటి వరకు ప్రతిరోజు గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంతో ప్రజల మధ్యలో గంకల కవిత అప్పారావు యాదవ్
- సమస్యపై చొరవ చూపిన అధికారులకు అభినందనలు తెలిపిన గంకల



**జనసముద్రం న్యూస్, కప్ప రాడా, కంచరపాలెం,విశాఖపట్నం, మే 6,**

జీవీఎంసీ 48వ వార్డును చీకటి రహిత వార్డుగా తీర్చిదిద్దరమే లక్ష్యమని జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ పేర్కొన్నారు. 48వ వార్డుల గల ఇందిరానగర్ -3, ఇందిరానగర్ -4,ఇందిరానగర్ -5 ప్రాంతంలో వీదిపాలు వెలగడం లేదని గతంలో విద్యుత్ దీపాలు వెలగకపోవడం గుర్తించామని ఈ విషయంపై తక్షణమే అధికారులతో ఫోన్లో సంప్రదించి సమస్య పరిష్కారం చేయాలని కొరమన్నారు. ఈ విషయంపై సోమవారం జీవీఎంసీ ఎలక్ట్రికల్ డిఈ బాబురావు,ఏఈ అర్చన ఆధ్వర్యంలో మండుటెండను సైతం లెక్కచేయకుండా పగటి నుంచి రాత్రి వరకు నేరుగా వార్డులో పర్యటన చేశారు. ఈ సందర్భంగా పై ప్రాంతాలలో జీవీఎం ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసి నూతన వీధి దీపాలను ఏర్పాటు చేశారు.మరి కొన్ని చోట్ల విద్యుత్ దీపాలను మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ చీకటి రహిత వార్డుగా 48వ వార్డును తీర్చి దిద్దడమే లక్ష్యంగా ప్రతిరోజు వార్డులో పర్యటించి వెలగని వీధి దీపాలు గుర్తించి అధికారులు సమన్వయంతో మరమ్మతులు చేయించి, కొన్నిచోట్ల నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ విషయమై సోమవారం జీవీఎంసీ ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసి ఇందిరానగర్ -3, ఇందిరానగర్ -4,ఇందిరానగర్ -5 ప్రాంతంలో పలుచోట్ల వీధి దీపాలు మరమ్మత్తులు చేయడం జరిగిందని,మరికొన్ని చోట్ల నూతన దీపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గెలిచిన రోజు నుంచి నేటి వరకు ప్రతిరోజు గుడ్ మార్నింగ్ గంగల కార్యక్రమంతో ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. వార్డు ప్రజల సమస్యపై స్పందించి సమస్య పరిష్కారం చూపిన జీవీఎంసీ ఎలక్ట్రికల్ డిఈ బాబురావు,ఏఈ అర్చనకు వార్డు ప్రజలు తరపున గంకల కవిత అప్పారావు యాదవ్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని,వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తక్షణమే తన సంప్రదించాలన్నారు. వార్డు ప్రజల సమస్యలపై గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కారం చూపుతున్న గంకల కవిత అప్పారావు యాదవ్ ను వార్డు ప్రజలు అభినందించారు.

## జూనియర్ కళాశాల నందు అదనపు సౌకర్యాలు కొరకు నిర్మాణం. యరపతినేని.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 6.**

పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, మాచవరం మండలం, పిల్లుట్ల గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - సమగ్ర శిక్ష - పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ అప్ గ్రేడ్ జూనియర్ కళాశాల నందు అదనపు సౌకర్యాల నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనటం జరిగింది.

## ఏపీలో నేటి నుంచి ఆధార్ క్యాంపులు



**జనసముద్రం న్యూస్, మాచర్ల:**

ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి రెండు విడతల్లో ఆధార్ క్యాంపులను నిర్వహించనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. 2025, మే5 నుంచి 8వ తేదీవరకు ఒక విడత, 12 నుంచి 15వ తేదీ వరకు మరో విడతలో ఈ క్యాంపులను నిర్వహించనున్నట్లు తెలిపింది. 5 నుంచి 7, 15 నుంచి 17 ఏళ్ల మధ్య వయసుగల వారు ఈ ప్రత్యేక క్యాంపుల్లోని సేవలను వినియోగించుకోవాలని సూచించింది.

## నార్ల నానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు





**జన సముద్రం న్యూస్, మే6, మాచర్ల**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీ లోని 82వ బూత్ ఇన్చార్జి నార్ల రాముడు మనవడు నార్ల నానికి మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు, బత్తుల కుమార్ , వేముల బాలస్వామి , షేక్ సైదులు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 8

## 9వ రోజుకు చేరిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమ్మె

- వీరి సమస్యల్ని తక్షణమే పరిష్కారం చేయాలి : ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్



**జనసముద్ర న్యూస్ , మే 6, నర్సరావుపేట**

విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో గత 7 సంవత్సరాలుగా ప్రజలకు పంచాయితీ పరిధిలో ఆరోగ్య సేవలను అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కు ఆర్థికంగా,అర్థికేతర సమస్యల పరిష్కారం,రావలసిన బెనిఫిట్స్ కోసం చెప్పట్టిన సమ్మె 9వ రోజుకు చేరడం అయింది. డిమాండ్స్ అయిన 6 సంవత్సరములు ప్రతి చేసుకున్న సిహెచ్ ఓస్ లను రెగ్యులర్ చేయడం, ఎన్ హెచ్ ఎం 23% హైక్ అమలు చేయడం,ఇంక్రిమెంట్ పాలసీ ప్రారంభించడం, ఈపీఎఫ్ఓ బెనిఫిట్ ను పునరుద్ధరించడం, ఎక్స్రేషియా పాలసీ అమలు చేయడం,నిర్దిష్టమయిన జాబ్ చార్ట్ అమలు చేయడం మరియు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెలు మరింత ఉధృతంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడతాం అని ఏపీఎంసిఏ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. అదే విధంగా సమస్యల పరిష్కారం కోసం గౌరవ హెల్త్ మినిస్టర్ దగ్గరికి పోతే ,జాబ్ తీసేస్తాం ,మీరు కాంట్రాక్టు ఉద్యోగులు అని బెదిరింపు ధోరణిలో, సిహెచ్ ఓ ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మాటలను అసోసియేషన్ తరుపున ఖండిస్తున్నాం అని ,తన మాటలను వెంటనే వెనిక్కి తీసుకోవాలని, చర్చలు జరిపి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె లో జిల్లా నాయకులు సాగర్,రాము,అనుపమ,మస్తాన్, ఏఐటియుసి జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, చక్రవాకం సత్యనారాయణ, రాజు, ప్రసన్నకుమార్ దాసరి వరహాలు , నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని జరిగే సమ్మెను జయప్రదం చేయండి.

- మే 20 సమ్మెలో కార్మికులంత పాల్గొనండి.
- ఆశాలకు కనీస వేతనం అమలు చెయ్యాలి.



**జనసముద్రం న్యూస్ కుక్కునూరు :మే 6**

కార్మికుల హక్కులకు వ్యతిరేకంగా తీసుకువస్తున్న లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా మే 20వ తేదీ జరిగే సమ్మలో కార్మికులంత పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు కుక్కునూరు, అమరవరం పి.హెచ్.సి ఆశాలు మెడికల్ ఆఫీసర్స్ కి సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ, బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు సౌలభ్యం కోసం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువస్తు కార్మికులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. కార్మికుడు తనకు ఏ అన్యాయం జరిగిన ప్రశ్నించే వీలులేకుండా, పని గంటలతో సంబంధం లేకుండా యాజమాన్యం వెట్టి చాకిరి చేయించుకోవాలని వారికి అనుకూలంగా చట్టాలను మార్చుకుంటు కార్మికులకు తీవ్రమైన అన్యాయం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. మన దేశంలోని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చింది. వీటిని రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ నిలిపి వేయాలని, ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం తదితర డిమాండ్ల పరిష్కారానికై మే 20న సమ్మె చేయాలని కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు ఆశా యూనియన్ అధ్యక్షులు,కార్యదర్శి కాక బాపనమ్మ,కారం రాజేశ్వరి ఆశాలు, బురం శ్రావణి, ఆదెమ్మ, రమణ, పద్మ, తులసి, మునెమ్మ, సరోజిని, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ.




**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 6..**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులకు కూడా 'అన్నదాత సుఖీభవ' పథకం వర్తింపజేయాలని నిర్ణయించింది. రైతు కుటుంబానికి మూడు విడతలుగా రూ.20,000 సాయం అందించనున్నారు. ఇందులో 'పీఎం కిసాన్' కింద ఇచ్చే రూ.6,000 కూడా కలుపబడుతుంది.

**అర్హులు:**

సొంత భూమి లేదా అటవీ భూములపై హక్కు ఉన్న రైతులు, కౌలు రైతులు, ?వ్యవసాయ, ఉద్యాన, పట్టు పంటలు సాగుచేసేవారు,

**అర్హులు కానివారు:**

ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులు, నెలకు రూ.10,000 పైగా పెన్షన్ తీసుకునేవారు, డాక్టర్లు, ఇంజినీర్లు, న్యాయవాదులు, పన్ను చెల్లించినవారు జాబితా నవీకరణను మే 20లోపు పూర్తి చేయాలని సూచించారు. చనిపోయిన వారి పేర్ల తొలగింపు, ఆధార్, ఈకేవైసీ వంటి వివరాలు సరిచూడాలి.పథకం సమగ్ర అమలుకు మార్గదర్శకాలు విడుదలయ్యాయి.

## నేడు ఒంటిమిట్టలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**ఒంటిమిట్ట జన సముద్రం న్యూస్ మే 6**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి "జయంతి" ఈనెల7 తేదీ బుధవారం రోజున అంగరంగ వైభవంగా వాసవి మాత పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నాయని ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు తెలిపారు పూజా కార్యక్రమం వివరాలు..ఉదయం: 6:00గంటలకు వాసవి మాత సుప్రభాత సేవ ఉంటుందన్నారు 8:00గంటలకు 108 కలశములతో కన్యకలు, సుమంగళి మహిళలతో జలాభిషేకం నిర్వహిస్తామన్నారు 9:00గంటలకు పంచామృత అభిషేకం ఉంటుందన్నారు 11:00 గంటలకు వాసవి మాత సహస్ర నామార్చన తదుపరి తీర్థ ప్రసాద వినియోగం కలదన్నారు 6:00 గంటలకు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి గ్రామోత్సవం తర్వాత మంత్రపుష్పం,దశ హారతులతో తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుందన్నారు ఒంటిమిట్ట గ్రామ ప్రజలు మరియు ఆర్యవైశ్య సభ్యులు,కుటుంబ సమేతంగా వాసవి మాత జయంతి వేడుకలలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

## మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా వి.నరసింహా బాధ్యతలు స్వీకరణ.



**జన సముద్రం న్యూస్, మాచర్ల, మే 06.**

మాచర్ల నియోజకవర్గం, మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా వి.నరసింహా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మాచర్ల పట్టణ ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించిన, నరసింహులు రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు నాయకులు, వ్యాపారస్తులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్, మే 6, మాచర్ల**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో కీ.శే. బండారు పరమేశ్వరావు మూడవ వర్ధంతి మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులుయెనుముల కేశవరెడ్డి,మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు,కొమెర దుర్గారావు, మద్దిగపు చిన్నవెంకటరామిరెడ్డి,బండ్ల బ్రహ్మం పలువురు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## నరసరావుపేట లింగంగుంట్ల ఎన్ఎస్పి కాలనిలో స్థానికుల ఆందోళన.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 6.**

ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటున్నారని ఖాళీ చేయాలంటూ అధికారుల నోటీసులు.ఎన్నో ఏళ్ళుగా ఇక్కడే ఉంటున్నామని ఇప్పటికిప్పుడు ఖాళీ చేసి పొమ్మంటే ఎలా అంటూ ప్రజా సంఘాల నాయకులతో కలిసి స్థానికుల ఆందోళన.పోలీసులతో వాగ్వాదం కి దిగిన ఎన్ఎస్పి కాలని వాసులు ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్న కాలని వాసులు.

# సుగవాసి పాలకొండ్రాయని పార్థీవదేహానికి పలువురు నాయకుల అశ్రునివాళి





- తెలుగుదేశం పార్టీ ఒక క్రమశిక్షణ కలిగిన నాయకున్ని కోల్పోయింది

రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి

- మంచి చెడు చెప్పే గొప్ప పెద్ద మనిషిని రాయచోటి నియోజకవర్గం కోల్పోయింది

మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

- తెలుగుదేశం పార్టీకి పాలకొండ్రాయుడు లేని లోటు ఎవరూ తీర్చలేరు

గడికోట ద్వారక నాద రెడ్డి

- పాలకొండ్రాయుడు పార్థీవదేహాన్ని సందర్శించిన వేల మంది అభిమానులు కార్యకర్తలు

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 7**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు, ఒక క్రమశిక్షణ కలిగిన గొప్ప నాయకుని, తెలుగుదేశం పార్టీకి సుఖవాసి పాలకొండ్రాయుడు లేని లోటు ఎవరూ తీర్చలేరని, ఎవరికి ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉండే ఒక గొప్ప నాయకుని కోల్పోయామని అక్కడికి వచ్చిన టిడిపి నాయకులు అందరూ తెలియజేశారు అన్నమయ్య జిల్లా రాయచోటి మాజీ ఎమ్మెల్యే, రాజంపేట మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు బెంగళూరులో చికిత్స పొందుతూ అనారోగ్యంతో తుది.శ్వాస విడిచారు.వారి నివాసంలో వారి భౌతికాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.వారి పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని అందించాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.పాలకొండ రాయుడు మృతి ఆయన కుటుంబంతో పాటు, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు తీవ్ర మనస్థాపానికి గురిచేసిందన్నారు.రాయచోటిలో ఎమ్మెల్యేగా 4 సార్లు, రాజంపేట ఎంపీగా ఒకసారి గెలిచిన పాలకొండ రాయుడుకు రాయచోటి ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు ఆయన కుమారులు అయినటువంటి రాజంపేట టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ను, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యుడు సువాసి ప్రసాద్ బాబును మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి, గడికోట ద్వారకానాథ్ రెడ్డి, గాజుల కాదర భాష, అర్చన సంస్థల అధినేత మదన్ మోహన్ రెడ్డి, రాయచోటి నియోజకవర్గం సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజా సంఘ నాయకులు, ప్రజలు అన్నదమ్ముల ఇరువురికి ధైర్యం కోల్పోవద్దని తెలియజేశారు

## ఉద్యానవన పంటలపై అవగాహన మరియు రైతులను గుర్తించుటకు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశం





**జనసముద్రంన్యూస్, మాచర్ల , మే 6**
2025- 26 ఆర్థిక సంవత్సరమునకు గాను ఉపాధి హామీ పథకం అనుసంధానం తో ఉద్యానవన పంటలపై పల్నాడు జిల్లా మాచర్ల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు 06/05/2025 అనగా మంగళవారం ఉద్యానవన పంటలపై అవగాహన మరియు రైతులను గుర్తించుటకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం నకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి , ఏపిడి గురజాల (%×%/సి) మల్లికార్జునరావు , ప్లాంటేషన్ సూపర్వైజర్ , రెంటచింతల, వెల్దుర్తి మరియు మాచర్ల మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యాన వన శాఖ అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, అగ్రికల్చర్ అసిస్టెంట్స్ మరియు హార్టికల్చర్ అసిస్టెంట్స్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశము నందు అన్ని గ్రామాలలో ఉద్యానవన పంటలతో పాటు సేద్యపు నీటి కుంటలు ఏర్పాటు చేయవలెను అని వాటి గురించి కూడా చర్చించడం జరిగింది.

## వైభవంగా సీతా జయంతి వేడుకలు



**ఒంటిమిట్ట జన సముద్రం న్యూస్ మే 6**
రెండో అయోధ్యగా విరాజుల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయంలో మంగళవారం సీతా జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొల్పి పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు అనంతరం మూలవర్లకు వ్యాసాభిషేకం ఆరాధన అర్చన ఘనంగా నిర్వహించారు సాయంత్రం 5 గంటల నుండి 6గంటల వరకు ఆలయ రంగమండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించిన ప్రత్యేక వేదికపై సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తు లను శోభాయ మానంగాపట్టు వస్త్రాలతో పూలమాలతో ముస్తాబు చేశారు సీతమ్మవారికి వాసంతిక పూజ మల్లెపూలతో సహస్రనామ అర్చన వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అర్చకులు వీణ రాఘవాచారి మనోజ్ కుమార్ శ్రావణ్ కుమార్ పవన్ కుమార్ టి టి డి డిప్యూటీవో నటేష్ బాబు తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి భక్తులు పాల్గొన్నారు

## ఆర్కే హెల్పింగ్ హాండ్స్ వారి అద్భుత అన్నదానం

- ప్రతి నెల మూడు రోజులు మూడు సంవత్సరాలుగా

**ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ మే 05**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 05-05-2025 న అద్భుత అన్నదానం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయము నందు వృద్ధులు, వృద్ధ మహిళలు, వృద్ధ పురుషులు, దివ్యాంగులు, దివ్యాంగ మహిళలు, దివ్యాంగ పురుషులు, చిన్నారులు బాలికలు బాలురు, మరియు ఎంతోమంది ఆ దారిన పోయే బాట చారులు పాదచారులు, ఆ దారిన వెళ్ళు చిరు వ్యాపారులు ఎంతోమంది ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం దినదినాభివృద్ధి చెందాలని ఎల్లవేళలా ముక్కోటి దేవతల ఆశీర్వాదాలు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి నిండుగా ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి తెలిపారు.




## వరుసగా మూడవసారి అవార్డులు (షీల్డ్) ప్రశంసా పత్రం ప్రధానోత్సవం

**ముక్కా వారి పల్లి, జన సముద్రం, న్యూస్ మే 0 5**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం సమీపం లోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో వరుసగా మూడవసారి సేవ లకు పురస్కార అవార్డులను (షీల్డ్) లను గుర్తింపు ప్రశం సా పత్రాలను అందజేస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం తెలిపారు శ్రీ లక్ష్మీ నరసింహ జయంతి, సందర్భంగా, అన్నమయ్య జయంతి సందర్భంగా, బుద్ధుని అవార్డు, స్వామి వివేకానంద అవార్డు, సింహ అవార్డు, అన్నమయ్య ఫీల్డ్ అవార్డులను 26- 05- 2025 న ప్రముఖ వైద్యశాల హైదరాబాద్ నిమ్స్ అండ్ తిరుపతి సిమ్స్ అండ్ కడప రిమ్స్ వైద్యశాలలో ప్రముఖ డాక్టర్లు గా పనిచేస్తున్న వారు ముఖ్య అతిథులుగా ప్రశంసా పత్రాలను అవార్డు షీల్డ్ లను వారి చేతుల మీదుగా ఎన్నో రకాల సేవలు చేస్తున్న వారిని గుర్తించి జీవనజ్యోతి ఆనంద నిలయం వారు ఎంపిక చేసిన వారికి అవార్డులను అందించనున్నారు ఈ అవార్డులకు ఎన్నో రకాల సేవలు చేస్తున్నవారు సచివాలయ ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు ప్రైవేటు ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఎన్నో రకాల కళా రంగంలో నైపుణ్యత గలవారు, ప్రైవేటు కంపెనీలలోనూ ప్రభుత్వ కంపెనీలలోనూ ఉద్యోగాలు చేస్తున్నవారు, సచివాలయ ఉద్యోగులు ఎన్నో ప్రభుత్వ సంస్థలలోనూ ప్రైవేటు సంస్థలలోనూ స్వచ్ఛంద సంస్థలలోనూ సేవలు అందిస్తున్న వారు దరఖాస్తు చేసుకునే అవకాశం కలదని జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య జీవనజ్యోతి ఆనంద నిలయం ఇంటర్నేషనల్ గౌరవ అధ్యక్షులు అరుణా రెడ్డి జీవనజ్యోతి ఆనంద నిలయం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ స్వామి జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ లోకేష్ బాబు ప్రత్యేక సమావేశం ద్వారా ప్రత్యేక ప్రకటనలో తెలిపారు అవార్డు కొరకు దరఖాస్తు చేసుకొని మంచి గుర్తింపును మంచి గౌరవం పొందు అవకాశం గల వారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్బీ 9703105755, 8501005384, 9030068619, 9440883354, 9441922121.




## ఏ పి. ఇ. ఆర్. యూ పల్నాడు జిల్లా వారి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు మజ్జిగ పంపిణీ



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్ , మే 6.**
దేవలోకంలో దేవతల కోసం అమృతాన్నీ, భూలోకంలో మానవుల కోసం మజ్జిగనీ భగవంతుడు సృష్టించాడట!ఈ వేసవికాలంలో భగభగ మండుతున్న ఎండలకు గొంతులో కాసిన్ని మంచినీళ్లు పడితే ప్రాణం కాస్త కుదుట పడుతుంది.మరి అలాగే చల్లని మజ్జిగ తాగితే మరింత ఉపశమనం కలుగుతుందని భావించిన ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ పల్నాడు జిల్లా వారు సేవా దృక్పథంతో పిడుగురాళ్ల ఆర్ %ಆ% బి బంగ్లా నందు, పట్టణ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఒక్కరికి మజ్జిగ అందించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ (ఇంచార్జ్ )వి. సురేష్ నాయక్, మరియు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ పిల్లి. యజ్ఞ నారాయణ , ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు వి.లక్ష్మణ్. సీనియర్ జర్నలిస్ట్ కిరణ్ కుమార్, కోశాధికారి వెంకటేశ్వర్లు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గణేష్, అశోక్, ఓ రమాదేవి సచివాలయం మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేడు రాయచోటికి రానున్న టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు,జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి...



**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 7**
ఉదయం 9 గంటలకు రవాణా,క్రీడలు,యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో కలిసి రాయచోటి పట్టణంలో నీ మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతికి పార్టీ తరపున టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్,జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఇతర రాష్ట్ర నాయకులు తో పాటు సంతాపం తెలియజేయున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం నుండి వెల్లడించడం జరిగింది.

## చింతలపూడి నియోజకవర్గంలో ఉపాధి కల్పనకు కృషి చేయండి

- ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

**జన సమితి న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే6**
మెట్ట ప్రాంతమైన చింతలపూడిలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించడం ద్వారా యువతకు ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ కోరారు.మంగళవారం హైదరాబాదులో ప్రముఖ పారిశ్రామికవేత్త, హెట్రో డ్రగ్స్ అధినేత మరియు రాజ్యసభ సభ్యులు అయిన పార్థసారథి రెడ్డిని కలసి చింతలపూడి ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను విశదీకరించారు చింతలపూడిలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం ద్వారా పారిశ్రామిక వేత్తలకు కావలసిన అన్ని సదుపాయాలను సింగల్ విండో ద్వారా కల్పించడానికి చంద్రబాబు నేతృత్వంలోని తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు చింతలపూడి నియోజకవర్గ పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రాంతమని రోషన్ కుమార్ పార్థసారథి రెడ్డి వివరించారు



## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు గారు కోల్పోవడం పార్టీకి తీరని లోటు



- సుగవాసి పాలకొండ్రాయుడు భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి..

**అన్నమయ్య జిల్లా రాయచోటి జనసముద్రం మే 6**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి.అన్నమయ్య జిల్లా రాయచోటి మాజీ ఎమ్మెల్యే, రాజంపేట మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు బెంగళూరులో చికిత్స పొందుతూ అనారోగ్యంతో తుది.శ్వాస విడిచారు.వారి నివాసంలో వారి భౌతికాయాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు.వారి పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని అందించాలని ఆ భవంతున్ని ప్రార్థించారు.పాలకొండ రాయుడు మృతి ఆయన కుటుంబంతో పాటు, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు తీవ్ర మనస్థాపానికి గురిచేసిందన్నారు.రాయచోటిలో ఎమ్మెల్యేగా 4 సార్లు, రాజంపేట ఎంపీగా ఒకసారి గెలిచిన పాలకొండ రాయుడుకు రాయచోటి ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు

# పార్టీలకు అతీతంగా గొప్ప ఆదర్శనాయకుడు పాలకొండ్రాయుడు..

## మాజీఎంఎల్ఏ పాలకొండ్రాయుడు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి

**జనసముద్రం న్యూస్,మే 6**

పార్టీలకు అతీతంగా ఆదర్శనాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు అని మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి అన్నారు. పాలకొండ్రాయుడు పార్థీవ దేహాన్ని మోహన్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. వారి మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులును పరామర్శించారు.

ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు ఎం ఎల్ ఏ గా ,ఒక పర్యాయంఎంపీ గా పనిచేసిన పాలకొండ్రాయుడు మృతి తీరనిలోటన్నారు.

నిరంతరం ప్రజాశ్రేయస్సుకే పాటుపడ్డారని, ప్రజల హృదయాలలో శాశ్వితంగా నిలిచారని మోహన్ రెడ్డి తెలిపారు.





జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,జానం రవీంద్ర యాదవ్,మాజీ కౌన్సిలర్ ఆనంద్ రెడ్డి,కో ఆప్షన్ అయ్యవారురెడ్డి, తిరుపాల్ నాయుడు, సయ్యద్ అమీర్, సుద్దమల్ల జనార్దన్ రెడ్డి, సూరం వెంకట సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి,ఎంపిటీసీ జగన్ మోహన్ రెడ్డి,మాజీ ఎంపిటీసీ సగినాల శివ శంకర్, రాజబాబు, రామచంద్రా రెడ్డి తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి,

## డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష





**:జనసముద్రం న్యూస్ జైపూర్ మే6 :**

మంచిర్యాల కలెక్టరేట్ కార్యాలయం ముందు .. డెమక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున.. మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ప్రింట్ మీడియా ,ఎలక్ట్రానిక్ మీడియా ,యూట్యూబ్ ఛానల్ సభ్యులు ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా ..మంచిర్యాల జిల్లా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు మోకనపల్లి బద్రి మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను మరిచి ,కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ.. పథకంలో కనీస అవకాశం కూడా కల్పించడం లేదు, ఎలక్షన్ల సమయంలో ప్రజలకు, జర్నలిస్టులకు మీరు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చుండని గుర్తు చేయడం తప్పా..? జర్నలిస్టులను ప్రతిపక్ష పార్టీగా చూస్తూ.. ప్రతి విషయంలో చులకన భావంతో చూసిన, ఏ.. ప్రభుత్వం ఇప్పటివరకు చరిత్రలో నిలిచినట్టు లేదు అనేది చరిత్ర చెబుతున్న సత్యం, యాది మరిచారా ..?రేయింబవళ్లు ..ప్రజా ..సంక్షేమమే ధ్యేయంగా.. ప్రజా సమస్యలు పాలకులకు ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రజలకు ఏం కావాలో ప్రజలు ఏం కోరుకుంటున్నారు.

ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు తెలియజేసినందుకేనా ..?మాకు ఈ శిక్ష , సమాజ శ్రేయస్సు కోసం పాటుపడితే ...చిన్నచూపు చూస్తారా ..?పైసా జీతం లేకుండా.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.. జీవించే జర్నలిస్టును ,దిక్కులేనివాడుగా చూస్తున్నారు.

.ఇదితగునా..?ఇప్పటికైనా.. మీరిచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు భద్రత కల్పించి ,ప్రభుత్వం తరపున ప్రతి జర్నలిస్టుకి మీరు ఇస్తానన్న రెండు గుంటల ఇంటి స్థలం లేదా డబుల్ బెడ్ రూమ్ లేదా ఇందిరమ్మ ఇల్లు ,అదేవిధంగా.. జర్నలిస్టు కుటుంబాలకు ప్రభుత్వ ఆరోగ్య కార్డు అందించి ,జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు విద్యాలయాల్లో ఉచిత విద్య అందించాలని కోరుతున్నారు. ఇవేమీ.. ప్రభుత్వం తీర్చలేని పెద్ద సమస్యలేమి కావు ,ఈ చిన్న సమస్యల్ని ప్రభుత్వం వెంటనే తీర్చి, జర్నలిస్టుల ఔన్నత్యానికి, ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. లేని పక్షంలో.. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్టీలను కూడగట్టుకుని, డి జె ఎఫ్ ఆధ్వర్యంలో.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో రిలే నిరాహార దీక్షలు దశలవారీగా కొనసాగుతాయని చెప్పుకొచ్చారు .ఈ సందర్భంగా ..మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ కి వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో.. డి జేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బర్ల తిరుపతి, గౌరవ అధ్యక్షులు అనపర్తి కుమారస్వామి ,దుర్గం వెంకటస్వామి, డీజేఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ,రాష్ట్ర అధ్యక్షులు మోట పలుకుల వెంకట్ ,ఉపాధ్యక్షులు మారేపల్లి గోపాల్ రెడ్డి ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్ ,జర్నలిస్ట్ జేఏసీ సభ్యులు బింగి సుధాకర్ , సిరిపురం మధుకర్ ,శ్రీనివాస్, జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన జర్నలిస్టు మిత్రులకు అదే విధంగా.. మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ,దుర్గం అశోక్, ఆరుముళ్ళ పోషం , దీక్షితులు ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు. మా రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన మంచిర్యాల జిల్లాలోని బిజెపి మిత్రులకు.. మా డి జె ఎఫ్ తరఫున పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం - ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య అబ్జర్వర్ మాజీ జడ్పి చైర్మన్ ధన్వంతరి గారు,ఇంఛార్జి డాక్టర్ అనిల్ గారు.ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. ఆలేరు నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత ఎలక్షన్స్ పై సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని. రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి లో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు.



కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖలను, మండల పార్టీలను, బ్లాక్ అధ్యక్షులను , జిల్లా కార్యవర్గాన్ని నియమించుకొని పార్టీ ని ప్రతిష్టాత్మకంగా బలంగా రూపొందించాలని ఈ సమీక్ష సమావేశం నిర్వహించుకోవటం జరిగిందన్నారు.

ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకలను గ్రామంలో



ప్రతి లబ్ధిదారులకు చేరేలంటే గ్రామస్థాయిలో పార్టీ బలంగా ఉండాలన్నారు. రాబోయే స్థానిక ఎలక్షన్స్ లో సైనికులగా పనిచేసి సంస్థాగత ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా చేసుకొని, రాహుల్ గాంధీ గారిని ప్రధాని గా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఎంఆర్ఓకు వినతిపత్రం అందజేసిన మాధవరం కాంతారావు

**జన సముద్రం న్యూస్ ,కూకట్పల్లి ప్రతినిధి మే 7**

కూకట్పల్లి అక్రమ వలసదారులపై చర్యలు తీసుకోవాలనిఎమ్మార్వోకువినతిపత్రం అందజేయగా పహల్గమ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా దేశంలో ఉంటున్న పాకిస్థానీయుల వీసా గడువును కుదించిరు సంగతి తెలిసిందే,

ఇక గడువు ముగిసిన తర్వాత కూడా పెద్ద సంఖ్యలో పాకిస్థానీయులు,బంగ్లదేశీయులు,అక్రమచొరబటులైన రోహ్యాంగులను నివసిస్తున్నారని భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావుపేర్కొన్నారు,

ఈసందర్భంగా మంగళవారం బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షులు శ్రీ వినోద్ కుమార్ గౌడ్ తో కలిసి స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ



స్వామి కి వినతి పత్రం అందజేశారు,

ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అధికారికంగానే 220 మంది అక్రమ వలసదారులు ఉంట

అనాధికారికంగా 500 పైచిలుకు మంది ఉంటారని అంచనాలు ఉన్నట్లు సమాచారం ఉందని, ఇక మన దేశ భద్రత సంబంధించిన విషయంలో రాజీలేని పోరాటం చేస్తున్న భారత ప్రభుత్వానికి మరియు త్రివిధ దళాలకు భారత పౌరులుగా మనమంతా సహకరించాల్సిన సమయం ఆసన్నమైనందున, ఇట్టి విషయాన్ని పరిగణనలోకి తీసుకుని.. అక్రమంగా భారత దేశంలోనే ఉంటున్న పాకిస్థానీయులు, బంగ్లదేశీయులు, రోహ్యాంగులను వెంటనే దేశం విడిచి వెళ్లేలా కఠినమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పక్షాన ఎంఆర్ఓకి కి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు పవన్, గోపి, సోమశేఖర్, భగవంత్, రవి, రమేష్, రాములు, కోటేశ్వరరావు, లహరి, సూరి, ప్రేమ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం తో ప్రమాదం.

## కేసు నమోదు చేసిన జమ్మికుంట టౌన్ సి.ఐ.

**జనసముద్రంన్యూస్ ,06 మే జమ్మికుంట ప్రతినిధి:**

తేదీ: 6- 5- 2025 రోజున ఫిర్యాది అయిన చిట్యాల కోమల భర్త కిషోర్ వయస్సు: 35 కులము: ఎస్సీ మాదిగ గ్రామం: శ్రీరాములపల్లి మండలం: ఇల్లందకుంట అను ఆమే జమ్మికుంట (టౌన్) పోలీస్ స్టేషన్ (పి.ఎస్) కి వచ్చి తన భర్త ఆయన చిట్యాల కిషోర్ తేదీ: 29 -4 - 2025 రోజున రోజు మాదిరిగానే జమ్మికుంట కి పెయింటింగ్ పని కోసం ఉదయం 9 గంటలకు వెళ్లి తన పని ముగించుకొని సాయంత్రం వేళ 7:30 గంటలకి జమ్మికుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి గాంధీచౌక్ తన గ్లామర్ బైక్ TG 02 A 0122 పై వస్తూ ఉండగా దేవి హాస్పటల్ వద్దకు చేరుకునేసరికి తనకి ఎదురుగా అతివేగంగా మరియు అజాగ్రత్తగా వస్తున్న కారు TS 31T3966 నడుపుతున్న వ్యక్తి శనగరపు చంటి అను వ్యక్తి వచ్చి తనని ఢీకొనగా తన భర్తకి ఎడమ పాదం మరియు కుడి కాళ్ళ యొక్క వేళ్ళు మరియు భుజం విరిగింది అని తెలుపగా శనగరపు చంటి పై కేసు నమోదు చేసిన చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. వరంగంటి రవి తెలిపారు.

# ఏలూరు పట్టణ పరిధిలో కలకత్తా - చెన్నై జాతీయ రహదారి 16పై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 6**

ఏలూరు పార్లిమెంట్ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంత్రి కొలుసు పార్థసారథి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి చింతలపూడి నియోజకవర్గం నాయకులు నందిగం సీతారామ తిలక్(బాబీ) సందర్శించడం జరిగింది.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించడం జరిగింది....

# జూలకల్లులో పోలీసుల కార్డెన్ సెర్చ్.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 6.**

పిడుగురాళ్ల మండల పరిధిలోని జూలకల్లు గ్రామంలో మంగళవారం నాడు పోలీసులు విస్తృతంగా తనిఖీ చేయడం జరిగింది. గ్రామంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసు వారు తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసు వారు ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగా వాహనాలు తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఈ తనిఖీల సందర్భంగా అక్రమ కార్యక్రమాలకు వినియోగిస్తున్న మారణాయుధాలు ,



ద్విచక్ర వాహనాలను పట్టుకున్నారు.

# అదనపు కట్నం తేవాలంటూ భర్త వేధింపులు.

## భర్త, అత్త, మామ, ఆడపడుచు లపై కేసు నమోదు చేసిన జమ్మికుంట (టౌన్) సి.ఐ.

**జనసముద్రం న్యూస్,మే6,**

తేదీ: 6- 5- 2025 రోజున గాజవేని రవళి తండ్రి: మొండయ్య వయసు: 27 కులము: యాదవ గ్రామం: పాపక్కపల్లి అను ఆమే జమ్మికుంట (టౌన్) పోలీస్ స్టేషన్ కు వచ్చి రాచపల్లి గ్రామానికి చెందిన ఉమ్మనవేణి మహేష్ తండ్రి: మల్లయ్య వయసు: 30 సంవత్సరాలు కులం: యాదవ్ అతనితో తేదీ: 11- 2- 2024 రోజున వివాహం చేసినారు.

అట్టి వివాహం జరిగినప్పుడు ఐదు లక్షల రూపాయలు మరియు తొమ్మిది తులాల బంగారం మరియు ఇతర పెట్టుపోతలు కట్నంగా ఇచ్చినారని తర్వాత రెండు నెలలు బాగానే ఉన్నాడని తర్వాత తన భర్త అయిన ఉమ్మనవేనా మహేష్ తరచూ మద్యం సేవించి వచ్చి తనని అకారణంగా నానా బూతులు తిడుతూ కొట్టేవాడని ఎందుకు ఇలా చేస్తున్నావ్ అని అడిగితే తనకు డబ్బులు అవసరం ఉన్నాయని పది లక్షలు అదనపు కట్నం కావాలని ఈ విషయం తన అత్తమామలు అయిన ఉమ్మనవేనా ప్రమీల మరియు ఉమ్మనవేనా మల్లయ్య తెలుపగా వారు కూడా తన కొడుకుని ప్రోత్సహిస్తూ అదనపు కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధించేవారని తన ఆడపడుచు అయిన పోతర వేణి



మౌనిక మరియు ఆడపడుచు భర్త అయిన పోతరవేనా మల్లేష్ కూడా వీరితో కలిసి అదనపు కట్నం కోసం వేధించినారని తెలుపగా తన భర్త అయిన ఉమ్మనవేనా మహేష్ మరియు తన అత్త అయిన ఉమ్మనవేనా ప్రమీల మరియు ఉమ్మనవేణి మల్లయ్య మరియు పోతర వీణ మౌనిక మరియు మల్లేష్ లపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. వరంగంటి రవి తెలిపారు.

# సుందరగిరిలో పిడుగుపడి ఆవు మృతి

## బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలంటున్న తోటి రైతులు



**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ 6:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన జీల రాజు అనే యువ రైతుకు చెందిన ఆవుపై సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షంలో పిడుగు పడి మృతిచెందినట్లు బాధిత రైతు కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు.ఈ సందర్భంగా రైతు రాజు మాట్లాడుతూ వ్యవసాయ పొలం వద్ద గల గుడిసెలో కట్టేసిన దాదాపు 50వేల రూపాయల విలువ చేసే ఆవుపై పిడుగు పడి మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని రాజు కోరుతున్నాడు.ఆవు మృతి చెందిన విషయాన్ని పశు వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి, గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ దృష్టికి తీసుకువెళ్లినట్లు రాజు పేర్కొన్నారు.

అధైర్యపడొద్దని ప్రభుత్వం తరపున ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నాడు.

# క్రిటికల్ కేర్ కొరకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే,కలెక్టర్, ఎస్పీ

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 6.**

నరసరావుపేట మండలం లింగంగుంట్ల అగ్రహారం ప్రభుత్వ వైద్యశాల వద్ద క్రిటికల్ కేర్ బ్లాక్ కొరకు స్థలాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డా”చదలవాడ అరవింద బాబు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావులతో కలిసి పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం క్రిటికల్ కేర్ బ్లాక్ కొరకు 38/-కోట్ల రూపాయలను మంజూరు చేసారని శంకుస్థాపన చేసి క్రిటికల్ కేర్ పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు ఈ యొక్క క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మించడం వల్ల జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు



అత్యవసర సేవలు అందించడానికి ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# పాలకొండ్రాయిని పార్తివదేహానికి నివాళి

## అర్పించిన మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 7**

మన రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే శ్రీ సుగువాసి పాలకొండ రాయుడు మరణించారన్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, హిందూపురం పార్లమెంటరీ అబ్జర్వర్ రెడ్డప్ప గారి రమేష్ రెడ్డి పాలకొండ రాయుడు పార్థవ దేహాన్ని సందర్శించి ఆయన భౌతిక్యాయానికి ఘన నివాళి అర్పించి తన సంతాపాన్ని తెలియజేశారు. రమేష్ కుమార్ రెడ్డి గారి వెంట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాల్గవ వార్డ్ కౌన్సిలర్ కొలిమి హరూన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి సయ్యద్ షబ్బీర్, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సుగావాసి శ్యాం, మాజీ కో ఆప్షన్ జాఫర్ మరియు కొలిమి ఇనాముల్లా పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులపై సమీక్షా సమావేశం




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.06)**

జనసముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ గౌతం అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన,ఎంపిక ప్రక్రియలపై ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు,మున్సిపల్ కమీషనర్లు,ఎంపీడీవోలు పాల్గొన్నారు.కలెక్టర్ గౌతం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.మండలాల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలను తెలుసుకున్నారు.అర్హత కలిగిన దరఖాస్తులను బ్యాంకర్ల లాగిన్‌కు పంపాలని,అవసరమైన సర్టిఫికెట్లను అభ్యర్థుల నుంచి తీసుకుని అప్‌లోడ్ చేయాలన్నారు.పూర్తి అర్హత లేని దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచాలని,ఏ దరఖాస్తులనూ రిజెక్ట్ చేయవద్దని స్పష్టం చేశారు.బ్యాంకర్లు తప్పనిసరిగా సిబిల్ స్కోర్‌ను వెరిఫై చేయాలన్నారు.అయితే మొదటి, రెండవ కేటగిరీలకు ఇది అవసరం లేదని,మూడవ,నాల్గవ కేటగిరీల దరఖాస్తులకు మాత్రం తప్పనిసరిగా సిబిల్ స్కోర్ పరిశీలించాలన్నారు.వేరే మున్సిపాలిటీలకు చెందిన దరఖాస్తులు రావడంతో,వాటిని సంబంధిత మున్సిపాలిటీలకు తక్షణమే ఆన్‌లైన్‌లో పంపించాలని సూచించారు.ఎంపికైన దరఖాస్తుల సెలెక్షన్ జాబితాలను వెంటనే పంపించాలని అధికారులకు ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి వచ్చిన దరఖాస్తులపై కూడా సమీక్ష జరిగింది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని,రోజువారీగా పూర్తి చేసిన జాబితాను ఆన్‌లైన్‌లో పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పీసీఈఓ కాంతమ్మ,డిఆర్డిఓ సాంబశివరావు ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్,బిసి సంక్షేమాధికారి విజయలక్ష్మి,ఎస్సీ కార్పొరేషన్ ఈడి మోసిస్,ఎల్డీఎం,మైనారిటీ వెల్ఫేర్ అధికారి,హౌసింగ్ ఈడి రమణ మూర్తి,మున్సిపల్ కమీషనర్లు,ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి:
## మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి కల్పన



**జనసముద్రం న్యూస్ భీమారం మే 6:**

రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి కల్పన అన్నారు, మంగళవారం రోజున భీమవరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆధార్ కార్డుతో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ప్రతి రైతుకు 14 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్)

కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ ప్రాజెక్టు చేపట్టడం జరుగుతుందని, భూమి ఉన్న ప్రతి రైతు తను కు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఫార్మర్ రిజిస్ట్రీ, రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను రైతు యొక్క ఆధార్ సంఖ్యకు అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందని, రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు రైతు యొక్క ఆధార్ భూయాజమాన్య పాస్ పుస్తకం ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ను తీసుకొని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో భీమారం వ్యవసాయ అధికారి సుధాకర్, విస్తరణ అధికారి అరుణ్ కుమార్ పాల్గొన్నారు

## తాలు సమస్య నుంచి గట్టె కై ఆర్ఎన్ఆర్ 28 361 రకపు విత్తనాలు వాడాలి
## -రైతులకు శాస్త్రవేత్తలు సూచన

**యాదాద్రి భువనగిరి జిల్లా మే 6:**

భూదాన్ పోచంపల్లి మండలంలో తాలు సమస్య నుంచి రైతులు గట్టెక్కెందుకు ఆర్ఎన్ఆర్ 28 361 రకపు విత్తనాలనువాడాలనిశాస్త్రవేత్తలురైతులకు సూచించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం మంగళవారం రోజున మున్సిపల్ కేంద్రంలోనూ,జలల్పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహించారు.హైబ్రిడ్ వరి వంగడంల వళ్ల మండలంలో వరి ధాన్యం గడ్డి తాలు సమస్య ఎక్కువగా ఉన్నందున శాస్త్రవేత్తలు ఆర్ఎన్ఆర్ విత్తనాలను వాడాలనిరైతులకుసూచించడం జరిగింది.అలాగేఎకరానికి60కేజీలఎంఓపివాడాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్



కే.భూపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎస్.మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి,లాలయ్య,ఏడిఏ వెంకటేశ్వరరావు,మండల వ్యవసాయ అధికారి శైలజ, విస్తరణ అధికారులు ప్రియాంక,శ్వేత,నరేష్ తదితరులు పాల్గొన్నారు.రైతులు హాజరయ్యారు.

# కలెక్టర్ ను కలసిన రాంచంద్రపూర్ గ్రామస్థులు



**జనసముద్రం న్యూస్, కోహెడ, మే 6:**

తోటపల్లి సాగు నీటి రిజర్వాయర్ కై సేకరించిన వ్యవసాయ భూములను తిరిగి ఇవ్వాలని, అలాగే గత రెండు రోజులుగా ఈదురుగాలులతో వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రామచంద్రాపూర్ గ్రామస్తులు పలువురు మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతి పత్రం సమర్పించారు.

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు అయిన పొన్నం ప్రభాకర్ ను తొలుతగా వారు కలిసి సమస్యను విన్నవించగా, తాను కలెక్టర్ తో మాట్లాడతానని ఈ లోగా గ్రామస్తులతో కలిసి జిల్లా కలెక్టర్ కు స్వయంగా కలిసి నివేదించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించడంతో మంగళవారం జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగిందని వారు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ యిచ్చారు. తోటపల్లి రిజర్వాయర్ నిర్మాణ నిమిత్తం సేకరించిన భూములు వృధాగా ఉన్నందున తిరిగి తమకు కేటాయించాలని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ భూములే తమకు జీవనోపాధిగా ఉంటాయని విన్నవించడంతో సానుకూలంగా కలెక్టర్ స్పందించారని వారు తెలిపారు. అలాగే

గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వడ గళ్ల వాన, భారీ గాలలకు నష్ట పోయిన కరెంట్.ఇండ్లు,పంట తోటల రైతులను ఆదుకోవాలని కలెక్టర్ కోరి నట్లు వారి వివరించారు. అధికారుల నుండి నివేదిక తెప్పించుకొని నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ఆధుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని వారు వివరించారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బస్వారాజ్ శంకర్, బినవేణి రామస్వామి, బినవేణి ఐలయ్య, బొబ్బల మహేందర్ రెడ్డి,బినవేణి రామస్వామి,బినవేణి లక్ష్మణ్, బొబ్బల దామోదర్ రెడ్డి. భారతవ్వ,కనకవ్వ,రమేష్, శ్రీను,నరేందర్ రెడ్డి,సుధాకర్, హరీష్ మురారీ, శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల రాజు రైతులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ ముసుగులో మోసం.
## కేసు నమోదు చేసిన జమ్మికుంట (టౌన్) సి.ఐ.

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 06 మే**

తేదీ: 6-5-2025 రోజున పొనగంటి కావ్య భర్త: వెంకటేశ్వర్లు వయసు: 39 కులము: మున్నూరు కాపు గ్రామం: జమ్మికుంట అను ఆమే జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి వచ్చి 2023లో మ్యానకొండ సాయికిరణ్ తండ్రి: శ్రీనివాస్ గ్రామం: జమ్మికుంట అను అతనితో పరిచయం ఏర్పడింది.

అతను రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నాడు అని చెప్పగా తనకి తక్కువ ధరలో ఫ్లాట్లు మరియు భూములు ఇప్పిస్తానని చెప్పి నమ్మించి తన వద్ద నుంచి 25 -6- 2023 నుండి ఇప్పటివరకు నగదు రూపంలో మొత్తం 93 లక్షల రూపాయలు తీసుకొని తనకు ఎలాంటి ఫ్లాట్ గాని భూమి గానీ చూపించలేదని తెలియ పరిచింది.

ఎన్నిసార్లు అడిగినా అప్పుడు ఇప్పుడు అంటూ మాట దాటిస్తున్నాడని డబ్బుల గురించి అడిగితే నీ అంతు చూస్తాను అంటూ బెదిరిస్తున్నాడని తన వద్ద నుంచి డబ్బులు తీసుకొని మోసం చేసినాడు అని తెలుపగా సాయికిరణ్ పై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ.వరంగంటి రవి తెలిపారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలి
## -తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా (మే.06)
జనసముద్రం న్యూస్ భువనగిరి:

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిరుద్యోగుల కోసం ఉపాధి అవకాశం పెంచడానికి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని టీజేయు కార్యాలయంలో జర్నలిస్టు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ,ఎలాంటి జీతభత్యాలు లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారని గుర్తుచేశారు.జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మే 20 న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె




**జనసముద్రం వార్త ప్రతినిధి తాండూర్ (మే 6)**

- సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయలని కోరిన సిఐటియు
- దేశ వ్యాప్తంగా మే 20 న జరిగే సమ్మె పోస్టర్ విడుదల
- కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కోడ్ లను వెంటనే రద్దు చేయాలి సిఐటియు

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి ప్రభుత్వం భారతదేశంలో ఉద్యోగ కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న దాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు

ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కనీస వేతనాలు చట్టం, ఉద్యోగ భద్రత చట్టం, 8 గంటల పని విధానం ,సంఘం పెట్టుకునే హక్కు ,సంఘటితంగా పోరాడే హక్కు సమ్మె హక్కు తదితర హక్కులతో కూడుకున్న అనేక చట్టాలన్నీ లేబర్ కోళ్లతో ఆవిరి అయిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

బడా పెట్టుబడుదారులకు ,యజమానులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్ లని వెనక్కి తీసుకునేదాకా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సంపన్న వర్గాల ఆస్తులురోజురోజుకుపెరుగుతున్నాయని ఉన్నారు.

ఈ విషయం పోర్బ్స్,హురున్ సంస్థల ప్రకటించిన ప్రపంచ ధనవంతుల జాబితాను చూస్తే అర్థమవుతుందని తెలిపారు.

దేశ సంపదనంతా బడా బాబులకు బడా పారిశ్రామికవేత్తలకుఅప్పచెప్పేందుకుకేంద్రంలోని నరేంద్రమోడీప్రభుత్వంపనిచేస్తుందనివిమర్శించారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని, ప్రజల ఆదాయాలు పెరగడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఆకలితో అలమటించే జనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

11 జాతీయ కార్మిక సంఘాలు మే 20న జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని , ప్రైవేటీకరణ విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయని వారు తెలిపారు.

బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మత, విభజన రాజకీయాలు ఊపందుకున్నాయని దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని విమర్శించారు.

దేశ ఐక్యత కోసం, సమగ్రత కోసం కార్మిక వర్గం కులం మతం ప్రాంతాలను పక్కకు పెట్టి ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చార కాంట్రాక్టర్ ఓట్ సోర్సింగ్ కార్మికులు,స్కీమ్ వర్కర్స్,అంగన్వాడీటీచర్స్,ఆశ వర్కర్స్,మున్సిపల్, గ్రామపంచాయతీ,మధ్యాహ్న భోజనం,హమాలి కార్మికులు, ప్రైవేట్ డ్రైవర్స్,లోడింగ్,అన్ లోడింగ్,భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు

ఈకార్యక్రమంలో ప్రజాసంఘాలనాయకులుఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య సిఐటియు నాయకులు భాగస్వామి,ధాన్యాలు,సంజీవ్, వినోద్ తధితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా జమ్మికుంట ఆర్.ఓ.బి.
## స్పీడ్ బ్రేకర్లు, హైమాస్ వీధిలైట్లు ఏర్పాటు చేయాలి.

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 06 మే**




కరీంనగర్‌జిల్లాలోనిహుజురాబాద్ నియోజకవర్గంలో గల ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట (టౌన్) లో ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరిగిన విషయం విధితమే. జమ్మికుంట రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి) వద్ద ఇటీవల యువత ఎక్కువ రోడ్డు ప్రమాదంలో మరణించారు.

ఆయా కుటుంబాలలో రోధనలు మిన్నంటాయి.

దీనిని దృష్టిలో ఉంచుకొని జమ్మికుంట ఆర్.ఓ.బి. వద్ద ఎక్కువ కాంతిని వెదజల్లే హైమాస్ లైట్లు బిగించాలని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, పట్టణవాసులు, యువత కోరుతున్నారు. సాయంత్రం వేళలో జమ్మికుంట పోలీస్ శాఖ సిబ్బంది విధిగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తే ప్రమాదాలు తగ్గే అవకాశాలు మెండుగా ఉంటాయని సామాజిక విశ్లేషకులు తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. విధిగా హెల్మెట్లు ధరించే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

రోడ్లపై ఉన్న గుంతలను తక్షణమే పూడ్చివేయాలని జమ్మికుంట మున్సిపల్ శాఖ సిబ్బందిని వేడుకుంటున్నారు.

## రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే వెంకట్రావు గార్ల భద్రాచలం నియోజకవర్గ పర్యటన.

**జనసముద్రం న్యూస్ మే 6 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**




రెవెన్యూ మంత్రి శ్రీ పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మే 7వ తేదీ భద్రాచలం నియోజకవర్గం లో అధికారిక పర్యటన చేస్తున్నారు ఉదయం 7 గంటల 45 నిమిషములకు పినపాక నియోజకవర్గంలోని గొట్టె ల్లాలో ఇందిరమ్మ గృహాలశంకుస్థాపనతోమంత్రిపర్యటన ప్రారంభమవుతుంది. ఉదయం 9 గంటల 20 నిమిషములకు వాజేడు.. టేకులగూడెంలో ఇందిరమ్మ గృహాల శంకుస్థాపన,9 గ050ని వాజేడు.. నగరం లో బీటీ రోడ్డు నిర్మాణ శంకుస్థాపన, నూతన ఎండిఓ కార్యాలయ భవన శంకుస్థాపన, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరుపత్రాల పంపిణీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బర్త్ వెయిటింగ్ హాల్ ప్రారంభోత్సవం. ఉదయం 10..50 కి వాజేడు ఎడ్జెర్లపల్లిలో పి ఆర్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. ఉదయం 11..20 కి పి .ఆర్ సబ్ డివిజన్ బిల్డింగ్ ప్రారంభోత్సవం. ఉ11.40 కి పా త్రా పురం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాల పంపిణీ, 12.10 పాలెం బీటీ రోడ్డు నిర్మాణ కి శంకుస్థాపన,01.00 గంటకు సుబ్బంపేట గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం. మ.2..45 కు. చెర్ల లక్ష్మీ కాలనీ నూతన గ్రంథాలయ భవన ప్రారంభోత్సవం.3.15 కు తెగడ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన. మ.3.45 కు దుమ్ముగూడెం చిన్న బంద్రేవ్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన, సీసీ రోడ్డు ప్రారంభోత్సవం. సా.4 గం15 ని.కు, దుమ్ముగూడెం, సింగవరం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన, సా. 4.45కు భద్రాచలం చర్ల రోడ్డు సీసీ రోడ్లు డ్రైవ్ ప్రారంభోత్సవం, గంటలకు భద్రాచలం బాలికల ఆశ్రమ పాఠశాల డైనింగ్ ప్రారంభోత్సవం, సా.5.15 కు. భద్రాచలంతాత గుడి సెంటర్ లో గ్రంథాలయ హాల్ ప్రారంభోత్సవం మొదలగు కార్యక్రమాలతో రెవెన్యూ మంత్రి కార్యక్రమాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుతో పాటుఅధికారులు, పార్టీనాయకులు పాల్గొంటారు. రెవెన్యూ మంత్రి పర్యటనను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే వెంకట్రావు కోరారు.

# బోర్ వెల్ ఏర్పాటు



**జన సముద్రం న్యూస్ భీమారం మే 6:**

భీమారం మండలంలోని పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని (తాళ్ల గూడెం)లో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే బోర్వెల్ మంజూరు చేశారు, పోలంపల్లి మాజీ సర్పంచ్ దర్శనాల రమేష్ మాట్లాడుతూ త్రాగునీటికి ఇబ్బంది ఉన్నదని ఎమ్మెల్యేదృష్టికి తీసుకుపోవడంతో బోర్వెల్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో ప్రజలు, కాంగ్రెస్పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు



**వెల్దండ,మే,07(జనసముద్రం న్యూస్)**

ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు రాక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని సుద్దపల్లి మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య(చంటి) అన్నారు, అలాగే సుద్ద పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చావని మార్చి 15 లోపు బేస్మెంట్ పూర్తిచేయాలని లేకపోతే బిల్లు వెనక్కి వెళ్తుందని అధికారులు లబ్ధిదారులతో చెప్పడంతో లబ్ధిదారులు అప్పు చేసి బీస్మెంటు పూర్తి పూర్తి చేశారని చెప్పారు, ఇప్పుడు బిల్లు వచ్చే సమయంలో మీ యొక్క ఇల్లు ప్లేసు ఎక్కువ స్క్వేర్ ఫీట్ లో ఉందని లబ్ధిదారులతో చెప్పి అధికారులు చేతులెత్తేశారు అని వెంకటయ్య మండిపడ్డారు, ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి సుద్దపల్లి గ్రామ లబ్ధిదారులకు న్యాయం చేయాలని మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య కోరారు

## రైతుల ఆవేదనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం.
## ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రంన్యూస్,మే6:**

మహబూబాబాద్ జిల్లా ముడుపుగల్,శనిగపురం గ్రామాల్లో వడ్లకోనుగోలు కేంద్రాలను పరిశీలించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా కాపాడిన కేసీఆర్ ఈ రేవంత్ రెడ్డి వల్ల తెలంగాణకు అన్ని రకాలుగా నష్టం వాటిల్లుతోందని వాపోయారు.

పదేళ్ళు పరిపాలించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్న ప్రజలు.రెండేళ్లకె ఫెలైపోయిన ప్రభుత్వాన్ని ఎందుకు తిడుతున్నారో మీరే అర్థం చేసుకోవాలి. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జేరిపోతుల వెంకన్న గౌడ్, కందుకూరి వెంకటాద్రి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభ ఉన్న విద్యార్థినికి ప్రోత్సాహం

- ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళుతున్న విద్యార్థిని
- విమాన టికెట్ అందజేసిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం



**చొప్పదండి(జనసముద్రం న్యూస్)మే6:**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన గడ్డం శతాక్షికి లండన్ లోని గ్రీన్ విచ్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదవడానికి అవకాశం వచ్చింది. ఉన్నత చదువుల కోసం శతాక్షి దేశాలకు వెళుతున్న విషయాన్ని స్థానికుల ద్వారా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి వచ్చింది. ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడంలో ముందుండే ఎమ్మెల్యే మేడిపల్లి శతాక్షికి ఆర్థిక సహకారం అందజేయాలని నిర్ణయించుకున్నారు మంగళవారం కరీంనగర్ లోని తన నివాసంలో శతాక్షిని అభినందించి, స్వంత ఖర్చులతో కొనుగోలు చేసిన రూ. 70 విలువైన విమాన టికెట్ ను అందజేశారు. ఖండాంతరాలు దాటి చదివి, నిర్మాత అంబేద్కర్ వలె భారతదేశానికి ఖ్యాతిని తీసుకురావాలని విద్యార్థినికి ఎమ్మెల్యే సూచించారు. విమాన టికెట్ను అందజేసిన ఎమ్మెల్యేకు శతాక్షీ కృతజ్ఞతలు తెలిపారు.

కాగా విద్యార్థినిని ప్రోత్సహించి ఆర్థిక సహకారం అందజేసిన ఎమ్మెల్యేమేడిపల్లి సత్యంను మండల ప్రజలు అభినందించారు.